క్లుప్తంగా

వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



హన్మకొండ చౌరస్తా: పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన వక్ఫ్‌బోర్డు –2024 సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ మిల్లత్ రాబ్త కమిటీ హనుమకొండ ఆధ్వర్యంలో ఉత్తరాలు రాయడంతో పాటు, సంతకాల సేకరణ చేపట్టారు. అబ్దుల్ నబీషా దర్గా ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి ఉమర్ అలిషా ఖాదిరి మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును విరమించుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నయీమొద్దీన్, డాక్టర్ రాజీమహ్మద్, తస్లీంఖాన్, అబ్దుల్లాఖాన్ అఫ్జల్, యాకూబ్, రజాక్, ఫిరోజ్, షైదర్, ఇమాం, అలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావుకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కేయూలోని గణితశాస్త్ర విభాగం పరిశోధకుడు వెంకటేశ్వరరావు బురుగుకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. స్టడీస్ ఆఫ్ వేవ్ ప్రొఫగేషన్ ప్రాబ్లెమ్స్ ఇన్ ఎలాస్టిక్ సాలిడ్స్ అనే అంశంపై గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ సోమయ్య పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి వెంకటేశ్వర రావుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహాచారి తెలిపారు.

వర్షాలకు కూలిన పెంకుటిల్లు



కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ విష్ణుపురి వాటర్ ట్యాంక్ సమీపంలో శిథిలావస్థకు చేరిన ఓ పెంకుటిల్లు గురువారం తెల్లవారు జామున నేలకూలిన ఘటనలో ఇద్దరు గాయపడ్డారు. ఠాకూర్ రాజేందర్ సింగ్ అనే వృద్ధుడు తన కుటుంబ సభ్యులతో కలిసి పెంకుటింట్లో ఉంటున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆ ఇల్లు తడిసి తెల్లవారు జామున కూలడంతో లోపల నిద్రిస్తున్న ఠాకూర్ అనసూర్యతో పాటు రాజేందర్ సింగ్ గాయపడ్డారు. క్షతగాత్రలను కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. కూలిన ఇంటిని అధికారులు పరిశీలించి ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

ఏచూరి మరణం విప్లవోద్యమానికి తీరని లోటు

రామన్నపేట: భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత విప్లవ ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు బాబు అన్నారు. రామన్నపేట ఏరియా కమిటీ తరఫున పార్టీ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కొల్లోజు రమేష్, దామెర శ్రీనివాస్, కందుకూరి రమేష్, గాలయ్య, శివ, బాబు, కుమార్, సంపత్, కిరణ్, రవి, ఎలిషా, తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సీఐటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సాగర్, నాయకులు సంతాప వ్యక్తం చేశారు. పార్టీకి ఏచూరి అందించిన సేవలను కొనియాడారు. వరంగల్ రైల్వే గేట్ ప్రాంతంలో జరిగిన వేదికపై ఆయనతో పంచుకున్న అనుభవాలను సాగర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

మెడికవర్‌లో అరుదైన శస్త్ర చికిత్స

కాజీపేట అర్బన్: హనుమకొండ హంటర్‌రోడ్డులోని మెడికవర్ ఆస్పత్రిలో 64 ఏళ్ల వృద్ధుడికి మెడ రక్తనాళానికి కరోటిడ్ ఆర్టరీ స్టెంటింగ్ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈమేరకు ఆస్పత్రి ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంటర్వెన్షనల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ సంజయ్ కరింవార్, న్యూరాలజిస్ట్ డాక్టర్ అనిరుద్ దేశ్‌పాండే వివరాలు వెల్లడించారు. వరంగల్‌కు చెందిన నల్లా రాజేందర్ కరోటిడ్ ఆర్టరీ స్టెంటింగ్ అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించినట్లు వివరించారు.

ఆర్‌ఎంపీలపై దాడులు సరికాదు

ఖిలా వరంగల్: ఆర్‌ఎంపీ, పీఎంపీలపై వైద్య మండలి అధికారులు చేపడుతున్న దాడులు సరికాదని, వాటిని తక్షణమే నిలిపివేయాలని ఆర్‌ఎంపీ, పీఎంపీల సంఘ జిల్లా అధ్యక్షుడు నరేంద్రు శ్రీనివాస్, కార్యదర్శి కంచె రాజేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దిడ్డి సురేష్, మండల అధ్యక్షుడు రామగోని శ్యాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఈమేరకు పడమరకోట జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు గురువారం ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావుకు వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామోదర్ యాదవ్, ఆర్‌ఎంపీ, పీఎంపీలు ఇంజపూరి సుధాకర్, బండారి రాజేంద్ర ప్రసాద్, బేతి మహేందర్, వెంకటేష్, దేవురుప్పల రమేష్, రామకృష్ణ, శ్రీనివాస్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న గణనాథులు

నవరాత్రుల్లో భాగంగా మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు నగరవ్యాప్తంగా భక్తులు గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా నైవేద్యం సమర్పించారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



కడిపికొండలో కళా యూత్ ఆధ్వర్యంలో..



వరంగల్ కూరగాయల మార్కెట్‌లో అన్నదానం



హనుమకొండ గాంధీనగర్‌లో ఉమామహేశ్వర వ్రతం



అన్నాసాగరం శివారులో..



వడ్డేపల్లిలోని జీఎంఆర్ బృందావన్ అపార్టుమెంట్‌లో..



58వ డివిజన్ రాఘవేంద్ర కాలనీ ఫేస్ -2లో..



కాశిబుగ్గ సొసైటీ కాలనీలో..



మడికొండ: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



హనుమకొండ కుడా కాలనీలో మహా నైవేద్యం



మాజీ కార్పొరేటర్ నరేందర్‌ను సన్మానిస్తున్న సభ్యులు



ఆరెపల్లి సమీపంలో అన్నదానం చేస్తున్న లారీ అసోసియేషన్ నాయకులు

రూ.2 కోట్లతో న్యూశాయంపేట అభివృద్ధి



న్యూశాయంపేటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ సుధారాణి

కాజీపేట అర్బన్: గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్‌లోని న్యూశాయంపేటను రూ. 2 కోట్ల జీడబ్ల్యూఎంసీ, కుడా, సీడీఎఫ్ నిధులతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. న్యూశాయంపేట చౌరస్తా నుంచి రైల్వే గేట్ వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. అనంతరం పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, కుసుమ శ్యాంసుందర్, మామిండ్ల సురేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతికి విరుద్ధంగా వెళ్లొద్దు

హన్మకొండ చౌరస్తా: శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రకృతికి విరుద్ధంగా వెళ్లొద్దని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల ఫోరం ముద్రించిన చైతన్య కరపత్రాలను బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జిల్లా బాధ్యులు ఠాగూర్ రతన్‌సింగ్, సుదర్శన్‌గౌడ్, సామాజిక కార్యకర్త నాగేశ్వర్‌రావు, సారంగం, సర్వేశం పాల్గొన్నారు.

శ్వేతార్కలో ఎమ్మెల్యే నాయిని పూజలు

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారి చిత్రపటంతో పాటు శేష వస్త్రాలను ఎమ్మెల్యేకు అందించి ఆశీర్వచనం అందజేశారు. అర్చకులు సాయికృష్ణ శర్మ, రాధాకృష్ణ శర్మ కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి అప్రజాస్వామికం

న్యూశాయంపేట: హుజూరాబాద్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై శేర్‌లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ తన అనుచరులతో కలిసి దాడిచేయడం అప్రజాస్వామిక చర్య అని వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు సయ్యద్ మసూద్ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ అక్రమంగా చేర్చుకుని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని పేర్కొన్నారు.

హన్మకొండ: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై మరో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు, కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అమానుషమని బీఆర్‌ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి పేర్కొన్నారు. ఇళ్లపైకి వెళ్లి దాడులు చెయ్యడమే ఇందిరమ్మ రాజ్యమా అని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పదేళ్ల ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో 10 నెలలు గడవకముందే మళ్లీ పాత రోజులు తెచ్చారని, ఎమ్మెల్యేలకే రక్షణ లేకపోతే సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉంటుందని పేర్కొన్నారు.

హసన్‌పర్తి: హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం అమానుషమని బీఆర్‌ఎస్ ఒకటో డివిజన్ నాయకులు ఆరోపించారు. ఎర్రగట్టు గుట్ట వద్ద గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని పోలీసుల సమక్షంలో దాడి చేయడం సరైందికాదని అన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, తోట నాగరాజు, శ్రీధర్, దేవేందర్, నంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ఎత్తుకెళ్తున్నారని ఫిర్యాదు

హసన్‌పర్తి: ఇంటి నిర్మాణ పనులకు ఓ ప్రదేశంలో డంప్ చేసిన ఇసుకను దొంగతనంగా ఎత్తుకెళ్తున్నారని బాధితుడు వాపోయాడు. ఈమేరకు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా ఉన్నాయి. హసన్‌పర్తి మండలం మడిపల్లికి చెందిన అంచూరి విజయ్ భవన నిర్మాణ పనులకు ఇటీవల ఇసుకను ఖరీదు చేశాడు. ఆ ఇసుకను ఓ ప్రాంతంలో డంప్‌చేశాడు. అయితే కొంతకాలంగా గుర్తు తెలియని వ్యక్తులు రాత్రివేళ ఇసుకను ఎత్తుకెళ్లడం ప్రారంభించారు. రోజురోజుకు ఇసుక తక్కువ కావడాన్ని గమనించి బాధితుడు విజయ్.. రాత్రి వేళ ఆ ప్రాంతంలో నిఘా పెట్టాడు. హనుమకొండ ఆర్టీసీ కాలనీకి చెందిన లకావత్ రాజు, లకావత్ జ్యోతి, కన్నెబోయిన నాగరాజు బుధవారం రాత్రి ట్రాక్టర్‌లో ఇసుక నింపుతుండగా వారిని పట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

భద్రకాళి ఆలయ హుండీ లెక్కింపు

హన్మకొండ కల్చరల్: భద్రకాళి దేవాలయంలో హుండీ లెక్కింపులో రూ.69,05,827 ఆదాయం లభించిందని ఆలయ ఈఓ శేషుభారతి తెలిపారు. 517 యుఎస్‌ఏ డాలర్లు, 40 నేపాలీస్ రూపీ, 50 సౌత్ ఆఫ్రికా ర్యాండ్ లభించినట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో పర్యవేక్షణాధికారిగా దేవాదాయశాఖ పరిశీలకుడు సంజీవరెడ్డి వ్యవహరించారు. ఆలయ సిబ్బంది, లక్ష్మీవేంకటేశ్వర సేవా సమితికి చెందిన భక్తులు లెక్కింపులో పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌సీలను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని ఎస్‌ఎఫ్‌సీ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోల్తి కిరణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. క్యాంపస్‌లోని యూనివర్సిటీ క్యాంటీన్ వద్ద గురువారం నిర్వహించిన పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాల తర్వాత ఎస్‌ఎఫ్‌సీ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చుకునే నిబంధన ఉన్నప్పటికీ 15ఏళ్లు గడిచినా కూడా రెగ్యులర్ కోర్సులుగా మార్చడం లేదని విమర్శించారు. దీంతో పార్ట్‌టైం అధ్యాపకులకు నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో వివిధ విభాగాల్లో ఫుల్ వర్క్‌లోడుతో పనిచేస్తున్న



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌గౌడ్

146మంది పార్ట్‌టైం లెక్చరర్లను కాంట్రాక్టు అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. సమావేశంలో పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ కేయూ జనరల్ సెక్రటరీ డాక్టర్ నాగేశ్వర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయకుమార్, బాధ్యులు సుమంత్, శ్యాంసుందర్‌చారి, మాణిక్యం, రజనీకాంత్ పాల్గొన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి



సర్టిఫికెట్ అందజేస్తున్న విజయచందర్ రెడ్డి

హన్మకొండ అర్బన్: తలసేమియా బాధితులకు నిత్యం రక్తం అవసరమని, వారి కోసం రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి కోరారు. నగరంలోని హంటర్‌రోడ్డులోని న్యూ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదానం శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరొకరి ప్రాణాలు కాపాడేందుకు ప్రతిఒక్కరు రక్తదానం చేయడం తమ కర్తవ్యంగా భావించాలన్నారు. అనంతరం రక్తదాతను అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. రక్తదాన శిబిరంలో కళాశాల జిల్లా పాలకవర్గ సభ్యుడు పుల్లూరు వేణుగోపాల్, కళాశాల డైరెక్టర్ కె.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కమలాకర్, వైస్ ప్రిన్సిపాల్ మధుకర్, రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు టి.మదన్‌మోహన్ రావు, బ్లడ్ డోనార్ మోటివేటర్ జి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి

డాల్ఫిన్ ఆస్పత్రి ఎదుట బాధితుల ఆందోళన

హన్మకొండ చౌరస్తా: వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ పాప మృతి చెందిందంటూ బాధిత కుటుంబీకులు, బంధువులు హనుమకొండ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న డాల్ఫిన్ ఆస్పత్రి ఎదుట గురువారం ఆందోళన చేశారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లా మొగుళ్లపెల్లి మండలం ఇస్సిపేటకు చెందిన జన్నె రాజు దంపతుల కుమార్తె సాయిశ్రీ (6) జ్వరంతో బాధపడుతుండగా ఈనెల 9వ తేదీన డాల్ఫిన్ ఆస్పత్రిలో చేర్పించారు. మూడు రోజులుగా సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తమ పాప సాయిశ్రీ మృతిచెందిందని బాధితులు వాపోయారు. పాప మృతదేహంతో ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. బాధితులకు పలు విద్యార్థి సంఘాల నాయకులు అండగా



ఆస్పత్రి ఎదుట ధర్నా చేస్తున్న బాధితులు

నిలిచారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈక్రమంలో పోలీసులకు విద్యార్థి సంఘాల మధ్య వాగ్వాదం జరిగింది. కాగా, హనుమకొండ సీఐ తమ పట్ల దురుసుగా వ్యవహరించారని ఏబీవీపీ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ వాపోయారు.

అకారణంగా యువకుడిపై దాడి

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ వైఎస్సార్ నగర్ కాలనీలో ఓ యువకుడిపై కొంతమంది వ్యక్తులు బుధవారం రాత్రి దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. కొమ్ము కార్తీక్ రాత్రి ఇంటికి వెళ్తుండగా చీకట్లో మద్యం మత్తులో ఉన్న స్థానిక యువకులు అతన్ని అడ్డుకుని దాడి చేశారు. కార్తీక్ జేబులో ఉన్న రూ.30 వేలను గుంజుకోవడానికి సదరు యువకులు ప్రయత్నించగా ఘర్షణ జరిగింది. కార్తీక్ ఎదురు తిరగడాన్ని జీర్ణించుకోలేకపోయిన ఆ యువకులు తమ చేతిలో ఉన్న కత్తితో దాడి చేయగా చెవి నుంచి గొంతు వరకు తెగిపోయింది. కడుపులో కత్తి గుచ్చుకోవడంతో తీవ్ర గాయం అయింది. విషయం తెలుసుకున్న కార్తీక్ కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన కార్తీక్‌ను ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు దాదాపు 14 కుట్లు వేసి చికిత్స అందించారు. పరిస్థితిని పోలీసులు సమీక్షించి దర్యాప్తు చేస్తున్నారు. ఈ గొడవకు అసలు కారణం యువకులు గంజాయి మత్తులో ఉండటమేనని పట్టణంలో ప్రచారం జరుగుతోంది.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలి



ఖిలా వరంగల్: మధ్యకోటలో బెస్తం చెరువును పరిశీలిస్తున్న డీసీపీ రవీందర్, ఏసీపీ తిరుపతి



మడికొండ: సల్ల చెరువును పరిశీలిస్తున్న ఏసీపీ తిరుమల్‌రావు, ఇన్‌స్పెక్టర్ పులాల కిషన్

ఖిలా వరంగల్: వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ సూచించారు. వరంగల్ 43వ డివిజన్ మామునూరు పెద్ద చెరువు, తిమ్మాపురం బెస్తం చెరువును సబ్ డివిజన్ ఏసీపీ తిరుపతి, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణతో కలిసి డీసీపీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు, ఎస్సైలు కృష్ణవేణి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

మడికొండ: మడికొండ, కడిపికొండ గ్రామాల్లో వినాయక నిమజ్జనం చేయనున్న చెరువుల వద్ద ఏర్పాట్లను కాజీపేట ఏసీపీ తిరుమల్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణలో గణేష్ నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ పులాల కిషన్‌కు సూచించారు. నిమజ్జనంలో డీజేలు వాడొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మడికొండ ఎస్సై రాజబాబు, పోలీసు సిబ్బంది, స్థానిక నాయకులు పిట్టల రమేష్ వినోద్, బుర్ర రాజన్‌బాబు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ ఉంటేనే పోటీ ప్రపంచంలో రాణించగలం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆనంద్ కిశోర్

హన్మకొండ అర్బన్: నేటితరం విద్యార్థులు బహుముఖ ప్రజ్ఞావంతులుగా ఉంటేనే ఈ పోటీ ప్రపంచంలో రాణించగలుగుతారనని ఎన్ఐటీ ప్రొఫెసర్ ఆనంద్ కిశోర్ అన్నారు. నగరంలోని వడ్డెపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి అధ్యక్షతన లైఫ్ సైన్స్ చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు గురువారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కిషోర్ మాట్లాడుతూ ఆయా కోర్సుల్లో జ్ఞానం సంపాదించి కళాశాలకు, అధ్యాపకులు, తల్లిదండ్రులకు వన్నె తెచ్చే విధంగా విద్యార్థులు చదువుకోవాలన్నారు. ఎన్ఐటీ, ఐఐటీ విద్యాసంస్థల్లో చదువుకునేందుకు ఏ విధంగా చదవాలో, ఏయే పరీక్షలు రాయాలో విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సురేష్‌బాబు, పీడీ సుజాత, అధ్యాపకులు సువర్ణ, మధు, సునీతకుమారి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు త్వరలోనే శాశ్వత పరిష్కారం

మడికొండ: రాంపూర్‌లోని డంపింగ్ యార్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ మేరకు రాంపూర్‌లో గురువారం పర్యటించి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాంపూర్‌లోని డంపింగ్ యార్డును వరంగల్ – కరీంనగర్ మధ్యలోని జాతీయ రహదారి సమీపంలోని 100 ఎకరాల స్థలాన్ని గుర్తించి తరలించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని వివరించారు. భారీ వర్షాల కారణంగా రాంపూర్‌కు వచ్చే ప్రధాన రహదారిపై నీరు నిలుస్తున్నాయని స్థానికులు తెలుపగా, కాజ్‌వే లేదా బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే, గ్రామంలో రెండు వైకుంఠధామాలు ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ భూములను ఇష్టానుసారంగా ఆక్రమించుకోకుండా చూస్తానని, అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కేయూలో కొనసాగుతున్న ఎన్‌సీసీ శిబిరం



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో 11వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ వరంగల్ గ్రూపునకు చెందిన ఎన్‌సీసీ కేడెట్ల శిక్షణ శిబిరం కొనసాగుతోంది. ఈమేరకు క్యాంపులో సెక్షన్ ఫార్మేషన్ డెమోను గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్మీలో జవాన్లు ఏవిధంగా శత్రువులను ఎదుర్కొంటారు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు, ఎలాంటి ఆయుధాలు వినియోగిస్తారనే విధానాన్ని డెమో ద్వారా చేసి చూపించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలను హనుమకొండలోని ఫైర్ స్టేషన్ సిబ్బంది అవగాహన కల్పించారు. కమాండెంట్ కల్నల్ ఎస్‌కె.భద్ర, డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ నవీన్‌కుమార్ యాదవ్, లెఫ్టినెంట్ ఓంకార్, ఉబేదార్ మేజర్ లలిత్‌సింగ్, ఎన్‌సీసీ ఆఫీసర్లు ప్రభాకర్, జీవన్‌కుమార్, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

చిన్నారులకు తల్లిపాలే పౌష్టికాహారం

హన్మకొండ చౌరస్తా: అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 59 నెలల వరకు పిల్లలకు తల్లిపాలను తప్పనిసరిగా పట్టించాలని, అవే వారికి పౌష్టికాహారం అని పెద్దమ్మగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ అన్నారు. పోషణ మాసోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దమ్మగడ్డలోని కమ్యూనిటీ హాల్‌లో చిన్నారులకు పోషకాహారంపై తల్లులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు వైద్య పరీక్షలు చేయించి పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందించే బాలామృతం తినిపించాలని సూచించారు. కార్యక్రమంలో శిశు అభివృద్ధి ప్రోగ్రాం అధికారి విశ్వజ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, యూపీహెచ్‌సీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రోహిత్

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

వరంగల్ చౌరస్తా: భారతదేశ కీర్తి, ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఈమేరకు రాహుల్ దిష్టిబొమ్మను వరంగల్ చౌరస్తాలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలు, ప్రజాస్వామ్యం పట్ల, దేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, నాయకులు సముద్రాల పరమేశ్వర్, జలగం రంజిత్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకాల రఘునారెడ్డి, తాబేటి వెంకట్, మాచర్ల దీన్‌దయాళ్, గడ్డల కుమార్ యాదవ్, కార్యదర్శులు వెంకట్, టేకుమట్ల రేణుక, బైరి శ్యాంసుందర్, జడ సతీష్, మేఘరాజ్, సుమన్ ఖత్రి, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సర్దార్ గోవింద్ సింగ్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.